విద్యార్థుల్లో పఠనాభ్యాసం పెంపొందించటమే లక్ష్యం



సమావేశంలో పాల్గొన్న సభ్యులు

చంపాపేట: ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో పఠనాభ్యాసం పెంపొందిచటమే ఆర్చ్‌ ఫౌండేషన్‌ లక్ష్యమని డైరెక్టర్‌ నిషాంత్‌షా అన్నారు. చంపాపేటలోని కిన్నెర గ్రాండ్‌ సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన ఆర్చ్‌ ఫౌండేషన్‌, ఐఎఫ్‌ఎఫ్‌ ప్రతినిధుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గత రెండేళ్లుగా ఆర్చ్‌ ఫౌండేషన్‌, ఐఎఫ్‌ఎఫ్‌ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులలో నిరంతర పాఠ్యాంశాల పఠనం, అభ్యసనం పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టడంతో పాటు మోటివేషన్‌, స్టడీ మెటీరియల్‌ అందిస్తున్నామన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలపై మంచి పట్టు ఉంటే వారికి కమ్యునిటీ స్కిల్స్‌ పెరిగి భవిష్యత్‌లో ఆత్మస్థైర్యంతో ఉన్నత శిఖరాలకు చేరుతారని ఆ దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా 40 మంది విద్యార్థులకు, మెమొంటో, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్‌ సీఈఓ సోంకీషా, కోఆర్డినేటర్‌ నివేదిత, ఐఎఫ్‌ఎఫ్‌ ప్రతినిధులు మురుగన్‌, శ్రీనివాస్‌, కార్తీక్‌ పాల్గొన్నారు.

బీసీ హాస్టళ్లలో సమస్యల పరిష్కారానికి కృషి


ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న మధుయాష్కీగౌడ్‌

వనస్థలిపురం: సంక్షేమ హాస్టళ్లలో సమస్యలను సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్‌ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్‌ మధుయాష్కీగౌడ్‌ అన్నారు. మంగళవారం రాత్రి వనస్థలిపురంలోని బీసీ సంక్షేమ హాస్టల్‌ను ఆయన సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఫ్యాన్లు, లైట్లు లేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగుతున్న నేపథ్యంలో తమ ఫౌండేషన్‌ ద్వారా 48 గంటల్లో ఫ్యాన్లు, లైట్లు, అత్యవసర వస్తువులు అందిస్తామని హామీ ఇచ్చారు. హాస్టల్‌ భవన యజమానితో మాట్లాడి కొత్త తలుపులు, కిటికీలు, బాత్రూమ్‌ల మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హస్తినాపురం కార్పొరేటర్‌ బానోతు సుజాతానాయక్‌, నాయకులు చెన్నగోని రవిందర్‌గౌడ్‌, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, దాము మహేందర్‌ యాదవ్‌, కొండోజు శ్రీనివాస్‌, అంతటి శ్రీనివాస్‌గౌడ్‌ పాల్గొన్నారు.

దశలవారీగా సమస్యలకు పరిష్కారం

సైదాబాద్‌: ఐఎస్‌సదన్‌ డివిజన్‌లోని అన్ని కాలనీలు, బస్తీలలో మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా డివిజన్‌ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని యాకత్‌పురా ఎమ్మెల్యే జాఫర్‌హుస్సేన్‌ అన్నారు. బుధవారం ఆయన బీజేపీ భాగ్యనగర్‌ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి గవర్నమెంట్‌ ప్రెస్‌ కాలనీవాసులతో సమావేశమయ్యారు. కాలనీలో అంతర్గత రహదారులు, వీధిదీపాలు, తాగునీరు, డ్రైనేజీ సమస్యల గురించి కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామన్నారు.ఈ సమావేశంలో దేవేందర్‌, విజయ్‌కుమార్‌, జితేందర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సురేందర్‌, రమాదేవి, అమృత పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే జాఫర్‌హుస్సేన్‌

ఘనంగా సామూహిక రుద్రాభిషేకం


పూజల్లో పాల్గొన్న దేప భాస్కర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్‌: ఆర్‌కేపురంలోని శ్రీశృంగేరి జగద్గురు శంకరాచార్య మహాసంస్థానం (శ్రీ శృంగేరి శంకర మఠం)లో సువర్ణభారతీ మహోత్సవంలో భాగంగా బుధవారం విశేష రుద్రహోమం, మహా శివరాత్రి విశేష షట్‌కాల పూజ, సామూహిక రుద్రాభిషేకం, మహా పూర్ణాహుతి నిర్వహించారు. పూజల్లో ఆలయ కమిటీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి, కేవీ శ్రీనివాస్‌, శ్రీనివాస్‌ బంగారయ్య, సూర్యనారయణ శర్మ, గౌరి భాస్కర్‌, సుధాకర్‌ శర్మ, శోభనాద్రి, కేవీఎల్‌ నరసింహమూర్తి, వ్యాప్‌కుమార్‌ పాల్గొన్నారు.

శంభో..స్వయంభూ..


శివలింగానికి అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


మహాశివునికి మహాఅభిషేకం చేస్తున్న కేఎల్‌ఆర్‌, దేప భాస్కర్‌రెడ్డి


శివాలయంలో పూజల్లో పాల్గొన్న మార్కెట్‌ వైస్‌ చైర్మన్‌ కోట్ల శ్రీనివాస్‌


ప్రత్యేక అలంకరణలో సరూర్‌నగర్‌లోని మహాశివుడు


చైతన్యపురిలోని శివాలయంలో పూజలు చేస్తున్న మహేష్‌యాదవ్‌


మలక్‌పేట్‌ హరిహర క్షేత్రంలో శివుడికి అభిషేకం చేస్తున్న భక్తులు

వైభవంగా శివరాత్రి వేడుకలు | భక్తులతో పోటెత్తిన శివాలయాలు | మార్మోగిన శివనామ స్మరణం

ఎల్‌బీనగర్‌, మలక్‌పేట నియోజకవర్గాల్లో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని శైవ క్షేత్రాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. తెల్లవారుజాము నుంచే అభిషేకాలు, అర్చనలు ప్రారంభం అయ్యాయి. ఎల్‌బీనగర్‌ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఎల్‌బీనగర్‌లోని పలు ప్రాంతాల్లోని శైవక్షేత్రాలను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు కుటుంబ సమేతంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. –ఎల్‌బీనగర్‌, మలక్‌పేట జోన్ల బృందం


పూజలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్‌ గుప్తా


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సుభాష్‌చందర్జీ


పాతమలక్‌పేట లోని హనుమాన్‌ మల్లికార్జున దేవాలయంలో..


శివగంగ కాలనీ పూజలో పాల్గొన్న కార్పొరేటర్‌ పవన్‌కుమార్‌


సరూర్‌నగర్‌లోని శివాలయంలో శివునికి అభిషేకం చేస్తున్న భక్తులు


గడ్డిఅన్నారం టెంపుల్‌లో.. మలక్‌పేట ఏసీపీ శ్యామ్‌రావు, ఇన్‌స్పెక్టర్‌ నరేష్‌ పూజలు


ఓల్డ్‌మలక్‌పేట మల్లికార్జున దేవాలయంలో..


చిన్నారుల నృత్య ప్రదర్శన


లలితా నాగలింగేశ్వరస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న రామ్మోహన్‌గౌడ్‌


అభిషేకం చేస్తున్న కార్పొరేటర్‌ కొప్పుల నర్సింహారెడ్డి దంపతులు


సలీంనగర్‌ సాయిబాబా టెంపుల్లో.. పూజల్లో పాల్గొన్న రమేష్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు


శివాలయంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు


కర్మన్‌ఘాట్‌ హనుమాన్‌ దేవాలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ


ఉమామహేశ్వర ఆలయంలో.. కమిటీ సభ్యులు, భక్తులు


వనస్థలిపురం మల్లికార్జున స్వామి దేవాలయంలో..

తాగునీటి సమస్యకు పరిష్కారం

- 6 ఎంఎల్‌ రిజర్వాయర్‌ నిర్మాణం పూర్తి
- మరికొన్ని రోజుల్లోనే అందుబాటులోకి..
- పూర్తిస్థాయి నీటి సరఫరాకు చర్యలు



పహాడీషరీఫ్‌: హైదరాబాద్‌ మహా నగరాన్ని ఆనుకోని ఉన్న జల్‌పల్లి మున్సిపాలిటీలో నెలకొన్న తాగునీటి సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభించనుంది. మిషన్‌ భగీరథ ఫేజ్‌–1 కింద కొన్ని వాటర్‌ ట్యాంక్‌లు నిర్మించినప్పటికీ లక్షకు పైగా ఉన్న జనాభాకు సరిపడా పూర్తిస్థాయిలో నీటి సరఫరా చేయలేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే ఫేజ్‌–2 కింద రూ.113 కోట్ల వ్యయంతో మూడేళ్ల క్రితం ప్రారంభమైన భారీ రిజర్వాయర్లు, పైప్‌లైన్ల నిర్మాణ పనులు ఎట్టకేలకు పూర్తయ్యాయి. ఇప్పటికే పహాడీషరీఫ్‌లో 30 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్‌ ప్రారంభం కాగా.. తాజాగా రూ.7.40 కోట్ల వ్యయంతో కొత్తపేట బోడిగుట్టపై నిర్మించిన 60 లక్షల లీటర్ల(ఆరు మిలియన్‌ లీటర్లు) సామర్థ్యం కలిగిన రిజర్వాయర్‌ను మరికొన్ని రోజుల్లో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు జలమండలి అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇందుకు సంబంధించి ఒకటి, రెండు రోజుల్లో రిజర్వాయర్‌కు గ్రౌటింగ్‌ (నీటి లీకేజీల పరీక్ష) చేయనున్నారు. రిజర్వాయర్‌ను స్థానిక ఎమ్మెల్యే సబితారెడ్డి ఇటీవల జలమండలి డిప్యూటీ జీఎం శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు.

వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా..

జల్‌పల్లి మున్సిపాలిటీలో ప్రస్తుతం మూడు రోజులకొకసారి నీటి సరఫరా జరుగుతుంది. వేసవి ప్రారంభం కావడంతో ముమ్ముందు నీటి సమస్య జఠిలమయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో బోడిగుట్ట రిజర్వాయర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రణాళికలు చేపట్టారు. వేసవి అయినప్పటికీ కూడా హైదరాబాద్‌ మాదిరిగానే రోజు విడిచి రోజు నీటి సరఫరా చేయాలని నిర్ణయించారు. కాగా ఈ మున్సిపాలిటీ పరిధిలో కొన్ని అక్రమ కనెక్షన్లు ఉండడంతో డిమాండ్‌కు తగ్గ నీటిని సరఫరా చేసేందుకు అధికారులకు సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం ఈ మున్సిపాలిటీలో రోజుకు 9.5 మిలియన్‌ లీటర్ల నీటి సరఫరా అవసరం ఉంది.

రూ.113 కోట్ల వ్యయంతో.

మిషన్‌ భగీరథ ఫేజ్‌–2 కింద రూ.113 కోట్ల వ్యయంతో మొదలుపెట్టిన రిజర్వాయర్ల నిర్మాణం, 160 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ల పనులు పూర్తయ్యాయి. అంతకుముందు ఫేజ్‌–1 కింద జల్‌పల్లి, శ్రీరాం కాలనీలలో 5 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన రెండు ట్యాంక్‌లు, వాదే ముస్తఫాలో 20 లక్షల లీటర్ల రిజర్వాయర్‌, బిస్మిల్లా కాలనీలో 3 లక్షల ట్యాంక్‌, ఎర్రకుంటలో 90 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ట్యాంక్‌ల నిర్మాణాలు పూర్తి చేసుకొని ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయి. ఈ ట్యాంక్‌ల నిర్మాణం జరగక ముందు 2015–2016 సమయంలో షాహిన్‌నగర్‌ పరిసరాల ప్రజలు రెండు పర్యాయాలు శ్రీశైలం జాతీయ రహదారిపై ఖాళీ బిందెలతో రాస్తారోకో చేసిన సందర్భాలున్నాయి.

మాజీ సీఎం కేసీఆర్‌ చొరవతోనే..

జల్‌పల్లి మున్సిపాలిటీలో నెలకొన్న నీటి సమస్య పరిష్కారానికి మాజీ సీఎం కేసీఆర్‌ ప్రత్యేక చొరవ చూపారు. మొత్తం రూ.113కోట్ల వ్యయంతో రిజర్వాయర్లు, పైప్‌లైన్లు నిర్మించాం. రూ.7.40కోట్ల వ్యయంతో బోడిగుట్టపై నిర్మించిన రిజర్వాయర్‌ త్వరలోనే అందుబాటులోకి రానుండడంతో పూర్తి స్థాయిలో నీటి సరఫరా చేసేందుకు అవకాశం కలుగుతుంది. నిర్మాణానికి నిబద్ధతతో పనిచేసిన జలమండలి అధికారులకు అభినందనలు తెలియజేస్తున్నా. బడంగ్‌పేట్‌, మీర్‌పేట్‌ కార్పొరేషన్లు, జల్‌పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీలకు రూ.313 కోట్ల నిధులు రాబట్టి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నాం.
– పి.సబితారెడ్డి, ఎమ్మెల్యే, మహేశ్వరం

విద్యుత్‌ సమస్యలు రానివ్వొద్దు

సైదాబాద్‌: వేసవిలో విద్యుత్‌ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సైదాబాద్‌ డివిజన్‌ కార్పొరేటర్‌ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి సూచించారు. బుధవారం ఆమె సంబంధిత అధికారులతో కలిసి డివిజన్‌లోని కరణ్‌బాగ్‌ కాలనీలో పర్యటిస్తూ వీధి దీపాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ మాట్లాడుతూ.. శిథిలావస్థకు చేరిన విద్యుత్‌ స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్‌ ఇన్‌స్పెక్టర్‌ దుర్గారావు, రవి, శరత్‌, రామకృష్ణారెడ్డి, త్రిమూర్తి, ఉస్మాన్‌ పాల్గొన్నారు.


కరణ్‌బాగ్‌లో పర్యటిస్తున్న అరుణ రవీందర్‌రెడ్డి

‘కేర్‌’లో అరుదైన శస్త్రచికిత్స

చాదర్‌ఘాట్‌: మలక్‌పేట కేర్‌ హాస్పిటల్‌ అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. బుధవారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్యులు వివరాలు వెల్లడించారు. నల్లమల్ల రాజు (39) పది నెలలుగా తల నిర్మాశ్యం (గిడ్డీనెస్‌) సమస్యతో బాధపడుతూ పలు ఆసుపత్రుల్లో చూపించుకున్నా నయం కాలేదు. మలక్‌పేట కేర్‌ హాస్పిటల్‌లో ప్రముఖ న్యూరోసర్జన్‌ వైద్యుడు డాక్టర్‌ మహ్మద్‌ హమీద్‌ను సంప్రదించగా ఆయన వైద్య బృందంతో కలిసి అరుదైన శస్త్రచికిత్స నిర్వహించారు.


కోలుకున్న రోగితో కేర్‌ వైద్యుల బృందం

విద్యార్థులకు అండగా కొండా మాధవరెడ్డి ఫౌండేషన్‌

ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

మహేశ్వరం: ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతిభ కలిగిన పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తనవంతు కృషిచేస్తామని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జస్టిస్‌ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో 2024 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభ కలిగిన 11 మంది విద్యార్థులకు ఆర్థిక సాయం చెక్కులను ఆయన అందజేశారు. అంతకుముందు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎంపీ జన్మదినం సందర్భంగా కేక్‌ కట్‌ చేసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క జంగారెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్‌, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి అయిల్ల యాదయ్యగౌడ్‌, అసెంబ్లీ కన్వీనర్‌ దేవేందర్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు టి.యాదిశ్‌ పాల్గొన్నారు.

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్‌: సరూర్‌నగర్‌/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమాటా రూ.13, వంకాయ రూ.23, బెండ రూ.40, పచ్చిమిర్చి రూ.40, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.40, కాలిఫ్లవర్‌ రూ.18, క్యాబేజీ రూ.08, క్యారెట్‌ రూ.18, దొండ రూ.45, ఆలుగడ్డ రూ.21, ఉల్లిగడ్డ రూ.36, గోకరకాయ రూ.35, దోసకాయ రూ.28, సొరకాయ రూ09, పొట్లకాయ రూ.15, అరటికాయ రూ.09, చిక్కుడుకాయ రూ.50, చామగడ్డ రూ.43, మునగ రూ.45, కందగడ్డ రూ.65, బీట్‌రూట్‌ రూ.18, కీర రూ.23, బీన్స్‌ రూ.35, క్యాప్సికమ్‌ రూ.35. ఈ ధరలు గురువారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

గృహిణి అదృశ్యం


జయమ్మ

నాగోలు: భర్తతో గొడవపడి ఓ మహిళ అదృశ్యమైన ఘటన నాగోలు పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై శివనాగ ప్రసాద్‌ వివరాల ప్రకారం. సూర్యాపేట జిల్లా తుంగతుర్తికి చెందిన కొమ్ము సురేష్‌, జయమ్మ (34) దంపతులు. బతుకుదెరువు కోసం నగరానికి వచ్చిన నాగోలు శ్రీనివాస కాలనీలో ఉంటూ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం ఉదయం భార్యాభర్తల నడుమ ఆర్థిక పరమైన విషయంలో గొడవ జరిగింది. మనస్తాపం చెందిన జయమ్మ తాను చనిపోతానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. బంధువులతో ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో సురేష్‌ బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.